# అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటలిజెన్స్ సెంటర్ (AMIC), శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల, తిరుపతి

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యొక్క నూతన ఒరవడులతో రైతులకు సమాచారం పొందడం చాలా సులువు అవుతుంది. కానీ ఇలాంటి పద్ధతిలో నిర్వహణ లోపం లేకుండా రైతుల అవసరాలకు తగినట్లు రూపకల్పన చేయకపోతే అలాంటి కొత్త పద్ధతులు కూడా ఉపయోగ పడవు. మార్కెట్ సమాచారము సేకరించడమే కాకుండా రైతులకు అందుబాటులో ఉంచడం, వారి అవసరాలకు అనుగుణంగా ఉండడం చాలా ముఖ్యం.

భారతదేశంలో ఇప్పటివరకు ఉన్న వ్యవసాయ మార్కెట్ సమాచార సేవలు తరచుగా ఒకటి లేదా ఎక్కువ ప్రాంతాలలో కొరత ఏర్పడుతున్నది. చాలా సందర్భాలలో ఈ సమాచార సేవలు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా లేకపోవటం వలన లేక సమాచారం ముఖ్యంగా పాలసీదారుల కొరకు రూపొందించుట వలన రైతులు మరియు వ్యాపారస్తుల మీద తగినంత దృష్టి సాదించుట లేదు. ఇక్కడ ఎక్కువ సమయము సమాచారము సేకరించుటకు వేచ్చించుట వలన, సమయానికి సేకరించిన సమాచార నివేదుక చేయడం లేక మార్కెట్ సమాచారాన్ని రైతులు మరియు వ్యాపారస్తులకు ఉపయోగపడే విధంగా రూపొందించుట మీద చాలా తక్కువ దృష్టిపెడుతున్నారు.

ప్రసుతం అగ్ మార్క్ నెట్ అనేది భారతదేశంలో అతొపెద్ద నెట్ వర్క్, ఈ నెట్ వర్క్ ఎప్పటికప్పుడు ఖచ్చితమైన సమాచారాన్ని అన్ని రాష్ట్రాలలో ఉన్న క్రమబద్ధీకరించాన మార్కెట్లను అనుసంధానిస్తుంది. ఈ ప్రతిపాదించిన ప్రాజెక్టు ఖచ్చితమైన సమాచారాన్ని ఇవ్వటమే కాక ఇంటలిజెన్సును కూడా ఇస్తుంది. ఈ ప్రాజెక్ట్ యొక్క దృష్టి నిర్దిష్టమైన వస్తు ప్రాంత వ్యాపార ప్రణాళికను వృద్ధి చేమటం పైన ఉంచింది. ఇవి కొత్త ప్రభుత్వరంగ వ్యవస్తలు మరియు భాగస్వాయులు, ముఖ్యంగా రైతులు, వ్యాపారులు, వ్యాపార సంఘాలు, ప్రైవేటు కంపనీలు మరియు వ్యక్తిగత సంస్త యజమానుల ద్వారా పని చేస్తాయి.

ఈ సందర్భంగా రైతుల అవసరాల దృష్ట్యా ఎన్ ఎ ఐ పి కాంపోనెంట్–1 క్రింద 'ఎస్టాబ్లి షింగ్ అండ్ నెట్ వర్కింగ్ ఆఫ్ అగ్రిలల్చరల్ మార్కెట్ ఇంటలిజెన్స్ సెంటర్స్ ఇన్ ఇండియా' అనే స్రాజెక్ట్‌ను ఒక గ్రూపుగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్ట్ యొక్క గ్రూపు లీడర్ గా తమిళనాడు వ్యవసాయ విశ్వవద్యాలయం ఉండగా అందులో ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంతో పాటు 10 ఇతర రాష్ట వ్యవసాయ విశ్వవిద్యాలయాలు కూడా భాగస్వాములుగా ఉన్నవి. మార్కెట్ యొక్క సమాచారము మరియు ఇంటలిజెన్స్ రైతులు మరిము వ్యాపారస్తులు తీసుకొనే నిర్ణయాలలో

ఎంతో కీలక పాత్ర వహిస్తాయని గుర్తించడం ద్వారా ఈప్రాజెక్ట్ ఉద్భవించినది. ప్రస్తుతం పరిస్తితులలో ధరల పై అవగహన మార్కెట్ సమాచారంలో రైతులకు ఎంతో అవసరమైనది. అందువల్ల ఆంధ్రప్రదేశ్ లో గల ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని, తిరుపతి వ్యవసాయ కళాశాల నందు ముఖ్యమైన 16 పంటల యొక్క ధరల అంచనాల కొరకు వ్యవసాయ ఇంటలిజెన్స్ కేంద్రం ఏర్పాటు చేశారు.

ఈ ప్రాజెక్ట్ యొక్క ప్రత్యేకత ఏమిటంటే రైతులు మరియు వ్యాపార వేత్తలకు మార్కెట్ ఇంటలిజెన్స్ కు సంభందివచిన సమాచారము తయారుచేమడం, పొందుపరచడం మరియు విస్తరంపచేయడం. ఐ సి ఎ ఆర్ కార్యాలయాలు, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు మరియు కమిషన్డ్ స్టడీస్ సేకరించిన సమాచారాన్ని ప్రాసెస్ చేస్తే సంబదిత సమాచారము మరియు ఇంటలిజెన్స్ వస్తుంది. ఇవి ఉత్పాదన మరియు మార్కెటింగ్ నిర్ణయ విభాగాలలో ఉపయోగపడుతుంది.

ఒక మొబైల్ ఫోన్ ఆధారిత ఐ టి వర్క్ ఎలక్ట్రానిక్ మౌలిక సదుపాయాలని అందిస్తుంది. ఇది రైతులకు సమాచారాన్ని చేరవేస్తుంది, ఎంపిక చేసిన పంటలకు ధరల అంచనా వ్యవస్తను పరిచయం చేస్తుంది. ఇంకా మార్కెట్ ఇంటలిజెన్స్ రిపోర్ట్ అను వ్యవస్థ ఎప్పటికప్పుడు మార్కెట్ యొక్క పరిస్తులను, ఎంపిక చేసిన వాల్యూ చైన్లో నూతన పద్దతలను అందిస్తింది. ఈ కాంపోనెంట్ రైతులు మార్కెట్ సమాచారాన్ని అర్ధం చేసుకొని ఉపయోగించటం మరియు మార్కెటింగ్ నైపుణ్యతను పెంపెందించుకొనే సామర్ధ్యత కల్పిస్తుంది. ఈ ధరల అంచనా ప్రధాన పంటలు విత్తే సమయం ముందుగా మరియు కోత కోయు సమయానికి రైతులకు చేరవేస్తారు. ఇలాంటి ధరల అంచనాలు ప్రాంతీయ, ఆంగ్ల దినపత్రికలు, మాస పత్రికలు, టి. వి, రేడిమో ద్వారా చేరవేయబడుతుంది. పైవి కాకుండా మొబైల్ ఫోనుల ద్వారా రైతులకు ఇటువంటి సమాచారం చేరవేస్తే పంట విత్తుకోవడానికి తగిన నిర్ణయాలు మరియు కోత కోసిన పంటను నిలువ ఉంచాలా లేక అమ్మవలెనా అను మార్కెటింగ్ నిర్ణయాలను తీసుకోవడానికి బాగా ఉపమొగపడుతుంది.

ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశము స్ధానిక వ్యవసాయ వాణిజ్యాన్ని, ఆహార భద్రతను ప్రస్తుత స్థానిక కృషిని పెంచుట ద్వారా పలు రాష్టాలలోని రైలులు, దళారులు, వాపారులు శాస్త్రీయ నిర్ణయాలు తీసుకోవడానికి, మార్కెట్ సమాచారాన్ని తెలపడంలో, విస్తరించడంలో మరియు వినియోగించుటలో మరియు వ్యాపారులకు ఎక్కువ మొత్తం ధర ఇవ్వటంలో తోడ్పడుతుంది.

**ముఖ్య ఉద్దేశాలు**

1. ఎంపిక చేసిన పంటల యొక్క అంచనా ధరలను పంట విత్తడానికి ముందు మరియు కోత సమయములో రైతులకు తెలియజేయుట.

2. వస్తువులను గురించిన సమాచారాన్ని అందించుట

3. ధర ఎక్కువ గల మార్కెట్లను గూర్చిన సమాచారాన్ని అందించుట

4. పై మార్కెట్ సమాచార విస్తరణను పెంచుట

5. స్టేక్ హోల్డర్స్ యొక్క గ్రహించే మరియు వినియోగ సామర్థ్యాన్ని పెంచుట

6. ఎంపిక చేసిన వస్తువుల గురించిన సమాచారము, NCAP-NAIP గురించిన సమాచారము మరియు వస్తు మార్కెట్ల పరిశోధనా రిపోర్టను తయారు చేయుట.

**ఇతర రాష్ట్రాలలో ఈ ప్రాజెక్టును చేపడుతున్న వ్యవసాయ విశ్వ విద్యాలయాలు**

1. తమిళనాడు వ్యవసాయ విశ్వవద్యాలయం, కోయంబత్తూరు, తమిళనాడు

2. కేరళ వ్యవసాయ విశ్వ విద్యాలయం, త్రిశూర్, కేరళ

3. యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్, బెంగళూర్, కర్నాటక.

4. యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్, ధార్వాడ్, కర్నాటక

5. డా. పంజాబ్ రావు దేశ్ ముఖ్ కృషి విధ్యాపీట్, అకోలా, మహారాష్ట్ర

6. .జునాగడ్ వ్యవసాయ విశ్వ విద్యాలయం, జునాగడ్, గుజరారత్

7. పంజాబ్ వ్యవసాయ విశ్వ విద్యాలయం, లుధియాన, పంజాబ్

8 బి. పంత్ వ్యవసాయ విశ్వ విద్యాలయం, పంత్ నగర్, ఉత్తరాఖండ్

9. సి.సి.ఎస్ హర్యానా వ్యవసాయ విశ్వ విద్యాలయం, హిస్సార్, హర్యానా

10. మహారాణా ప్రతాప్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ టెక్నాల.ఈ, రాజస్థాన్

**పరిశోధనా విధానము**

1. మార్కెట్ సమాచార కార్యక్రమములపైనన మరియు ఎంపిక చేసిన రాష్ట్రాలలో దాని ఉపమోగాల పైన బెంచ్ మార్క్ సర్వే జరుపుట.

2. వివిధ రాష్ట్రాలలో పండించే వివిధ పంటల మార్కెట్ సమాచారము ధరలను క్రమబద్ద మార్కెట్ల నుండి, మార్కెట్ సర్వేల ద్వారా, వివిధ సర్వేల ద్వారా, వివిధ సమాచార వనరులనుండి, భారతదేశ వెబ్ సైట్ల నుండి, ఇతర ముఖ్య దేశాల నుండి సేకరించుట.

3. ప్రముఖ పంటల మార్కెట్ సమాచారాన్ని విశ్లేశించి, ధరలను విత్తడానికి మరియు కోతకు ముందు అంచనా వేయుట.

4. మార్కెట్ సమాచార స్వభావాన్ని బట్టి ఈ ప్రాజెక్ట్ దేశంలోని వివిధ మార్కెట్లలోని ధరలను అంచనావేయుటకు మరియు పోల్చుటకు పలు అంచనా మోడల్‌లను వినియోగిస్తారు అవి సేవ్ మోడల్, స్మూతింగ్ మోడల్స్, ARMA, ARIMA, ARFIMA, ARCH, GARCH, ANN and MINITAB.

5. ముందేగానే వార్తాపత్రికలు, టి వి, రేడియో, ద్వారా అంచనా ధరలను చేరవేముట.

6. నెట్ ద్వారా అది ఇ–మెయల్ ద్వారా, DEMIC వెబ్ సైట్ ద్వారా అంచనా వేసిన ధరలను చేరవేయుట.

7. మార్కెట్ సమాచారాన్ని వినియోగించుటలో రైతుల సామర్ధ్యాన్ని పెంచుట.

8. మార్కెట్‌సమాచారమునకు సంభందించి విధాన మరియు అమలు సమస్య పరిష్కరించడానికి క్రమముగా వర్క్ షాప్‌లు ఏర్పాటు చేయుట.

9. "డెవలపింగ్ ఎ డెసిషన్ సపోర్ట్ సిస్టం ఫర్ అగ్రికల్చరల్ కమ్మోడిటీ మార్కెట్ అవుట్ లుక్" అనే ప్రాజెక్ట్ ద్వారా NCAP-NAIP," న్యూడిల్లి సంఘాల ద్వార రాష్ట స్ధాయిలలో ఎంపిక చేసిన కమాడిటిల గురరించిన సమాచారాన్ని వర్క్‌షాప్‌లు ఏర్పాటు చేయుట.

10. ఎంపిక చేసిన పంటల కమాడిటి మార్కెట్ పరిశోధన రిపోర్టులను తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించుట.

11. రాష్ట్రములో స్థానికంగా ముఖ్యమయిన పంటలే కాక వరి, గోధుమ, మొక్క.జొన్న, మినుము, కంది, పత్తి, మిరప, పసుపు, వేరుశనగ, నువ్వులు, ప్రొద్దుతిరుగుడు, ఆవాలు, ఉల్లి, బంగాళదుంప, టమోటా, వంకాయ, యాలకులు, మిరియాలు మరియు కొబ్బరి పంటలకు పై విశ్లేషణలు వినియోగించెదురు.

అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటలిజెన్స్ సెంటర్, శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల, తిరుపతి వారు ఇంతవరకు 18 సార్లు వివిధ పంటలకు అంచనా ధరలు విడుదల చేసారు. 2009-10 లో ఖరీఫ్ పంట కోతకు ముందు ఎండుమిర్చి, వేరుశనగ, ప్రొద్దుతిరుగుడు 2010-11 ఖరీఫ్ విత్తే ముందు మొక్కజొన్న, కంది, పత్తి, మిరప, వేరుశనగ,ప్రొద్దుతిరుగుడు, సోయా చిక్కుడు పంటలకు 2010-11 ఖరీఫ్ కోతముందు వేరుశెనగ, ప్రొద్దుతిరుగుడు, మొక్కజొన్న, సోయా చిక్కుడు మరియు 2010-11 రబీ విత్తే ముందు వేరుశనగ, ప్రొద్దుతిదుగుడు, శనగ పంటలకు అంచనా ధరలు విడురల చేయడం జరిగింది.

ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టు రైతులకు అందించిన అంచనా ధరలు ఈ క్రింది విధంగా వున్నాయి

**2009-10-సంవత్సర అంచనా ధరలు**

**1. ఎండుమిర్చి అంచనా ధర**

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నందు వ్యవసాయ ఆర్థిక విభాగం వారు విర్వహిస్తున్న అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటిలిజెన్సు సెంటర్ వారు ఎండుమిర్చి సాగుచేసే రైతులకు సూచన. వీరి విశ్లేషణ ఫలితాల ప్రకారం కోత సమయములో నవంబర్, డిసెంబర్ 2009 మరియు జనవరి 2010 నెలలలో ఎండుమిర్చి ధర క్వింటాలుకు రూ.5000 నుండి రూ.5300 వరకు మరియు ఫిబ్రవరి 2010 నుంచి జూన్ 2010 నెలలలో సరఫరా ఎక్కువగా ఉన్నందున ధరలు తగ్గుతూ క్వింటాలుకు రూ. 4800 నుండి రూ.4500 గా ఉండవచ్చునని అంచనా వేశారు.జూన్ మాసం తరువాత ధరలు పెరుగును, అందువల్ల రైతు సోదరులు సరుకును జనవరి మాసం లోపల అమ్మవలెను లేదా జూలై మాసం వరకు నిలున ఉంచ వలసినదిగా సలహా.

## 2. వేరుశనగ అంచనా ధర

ఆచార్య. ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నందు వ్యవసాయ ఆర్ధిక విభాగం వారు నిర్వహిస్తున్న అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటిలిజెన్సు సెంటర్ వారు వేరుశనగ సాగుచేసే రైతులకు సూచన. వీరి విశ్లేషణల ఫలితాల ప్రకారం రబీ పంట కోత సమయములో జనవరి, ఫిబ్రవరి మార్చి 2010 నెలలలో వేరుశనగ ధర క్వింటాలుకు రూ.2400 నుండి రూ.2600 వరకు ఉండవచ్చునని అవచనా వేశారు. రైతు సోదరులు వేరుశనగను నిలువ ఉంచకుండా వెంటనే అమ్మవలెనని సూచన. వీరి అంచనాలు ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుకూలంగా ఉండును.

## 3. ప్రొద్దుతిరుగుడు అంచనా ధర

ఆచార్య. ఎన్. జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నందు వ్యవసాయ ఆర్ధిక విభాగం వారు నిర్వహిస్తున్న అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటిలిజెన్సు సెంటర్ వారు ప్రొద్దుతిరుగుడు సాగుచేసే రైతులకు సూచన. వీరి విశ్లేషణల ఫలితాల ప్రకారం రబీ పంట కోత సమయములో జనవరి, 2010 నుంచి ఏప్రిల్, 2010 వరకు ప్రొద్దుతిరుగుడు పంట ధర క్వింటాలుకు రూ.2200 నుండి రూ. 2300 వరకు ఉండవచ్చునని అంచనా వేశారు. ప్రపంచ మార్కెట్ కూడా ఏప్రిల్, 2010 వరకు పామ్ ఆయిల్ ధరలు స్థిరంగా ఉన్నందున రైతు సోదరులు ప్రొద్దుతిరుగుడు విత్తనాలను నిలువ ఉంచకుండా వెంటనే అమ్మవలెనని సలహా. వీరి అంచనాలు ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుకూలంగా వున్నని మరియు మార్కెట్ పరిస్థితులను బట్టి మారవచ్చు.

### 2010-11 సంవత్సర అంచనా ధరలు

ఖరీఫ్ విత్తే ముందు అంచనా ధరలు

## 1. పత్తి అంచనాధర

తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నందు వ్యవసాయ ఆర్ధిక విభాగం వారు నిర్వహిస్తున్న అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటలిజెన్స్ సెంటర్ వారు పత్తి రైతులకు సూచన. పత్తి రైతులకు ఈ సంవత్సరం పంటకోత సమయములో అక్టోబర్ నుండి డిసెంబర్ నెలలో పత్తి క్వింటాలకు రూ. 3100 నుండి రూ. 3300 వరకు ఉండవచ్చునని అంచనావేశారు. రైతు సోదరులు ఎంత విస్తీర్ణంలో సాగు చేసుకోవచ్చునో నిర్ణయం తీసుకొని పచ్చపురుగు మరియు పొగాకు లద్దె పురుగు

తట్టుకుని బాగా ప్రాచుర్యంలో ఉన్న లాంగ్ స్టేపుల్ బిటి-2 హైబ్రిడ్ను ఎన్నుకొని పొలంచుట్టు రెండు వరసల ఆకర్షక పంట వేసుకొని, ఒకటి లేదా రెండు సార్లు అంతర్వాహిక పురుగు మందులు పిచికారి చేసి రసం పీల్చే పురుగులను అరికట్ట వలసినదిగా సూచించారు.

## 4. మొక్క జొన్న అంచనా ధర

తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నందు వ్యవసాయ ఆర్థిక విభాగం వారు నిర్వహిస్తున్న అగ్రికల్చర్ మార్కెట్ ఇంటలిజెన్స్ సెంటర్ మొక్కజొన్న రైతులకు సూచన. ఈ సంవత్సరం ఖరీఫ్ మొక్కజ్జొన్న పంట కోత సమయంలో సెప్టంబర్ మరియు అక్టోబర్ నెలలలో క్వింటాలుకు రూ. 850 నుండి 900 వరకు ఉండవచ్చునని మార్కెట్ ఇంటిలిజెన్సు సెంటర్ ద్వార మార్కెట్ ధరల విశ్లేషణ చేసి పైధరలను అంచనా వేసి చేప్పారు. మొక్క జ్జొన్న రైతులు ఈ ధరల ఆధారంగా ఎంత విస్తీర్ణంలో సాగు చేసుకోవచ్చునని నిర్ణయం తీసుకుని మీ అనుభవంతో మేలైన వితనలను ఎంపిక చేసుకుని పంట సాగు చెయాలని సెంటర్ వారు సూచించారు.

## 5. కందుల అంచనా ధర

తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నందు వ్యవసాయ అర్తికవిభాగం వారు నిర్వహిసున్న అగ్రికల్చర్ మార్కెట్ ఇంటిలిజెన్సు సెంటర్ వారు కంది పంట సాగుచేసే రైతులకు సూచన. కంది పంట కోత సమయానికి డిసెంబర్ నుండి ఫిబ్రవరి నెలలో క్వింటాలుకు రూ. 3800 నుంచి 4200 వరకు ఉండవచ్చునని అంచనావేసారు. రైతులు LGR-41 విత్తనాలను కోస్తా, రాయలసీమ మరుయు తెలంగాణా ప్రాంతాలలో RTG-21 రాయలసీమ ప్రాంతాలలో, ICPL -87199 మహబూబనగర్ మరియు నల్గొండ జిల్లాలలో జూన్ మాసానికల్ల విత్తు పూర్తి చెయాలని అగ్రికల్చర్ మార్కెట్ ఇంటిలిజెన్సు సెంటర్ వారు సూచించారు.

## 6. సోయా చిక్కుడు పంట అంచనా ధర

ఆచార్య.ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నందు వ్యవసాయ ఆర్థిక విభాగం వారు నిర్వహస్తున్న అగ్రికల్చరల్ ఇంటటిలిజెన్సు సెంటర్ వారు సోయాచిక్కుడు పంట సాగు చేసే రైతులకు సూచన. ఈ ఖరీఫ్ పంట కోత సమయంలో సోయాచిక్కుడు సాగుచేసే రైతుల కొరకై సాగు విషయంలో సరైన నిర్ణయం తీసుకోవడానికి, నిజామాబాద్ మార్కెట్ నుండి గత ఎనిమిది సంవత్సరాల సోయాచిక్కుడు ధరలను తీసుకొని అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటలిజెన్స్ సెంటర్, వ్యవసాయ కళాశాల, తిరుపతి వారు విశ్లేషించడం జరిగినది. దాని

ప్రకారం ధరలు క్వింటాలుకు రూ. 1600 నుండి రూ. 1800 వరకు ఉండవచ్చునని కో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్.పి.రఘురాం అంచనా వేసారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రైజోబియం జపానికం కల్చర్ తో మరియు తైరాం (3 గ్రామ్/కే జి) మందుతో విత్తనసుద్ధి చేసి ఎకరాకి 30 కే. జి ల చొప్పున విత్తనం వేసుకోవలసిందిగా సూచించడమైనది.

## 7. పొద్దుతిరుగుడు పంట అంచనా ధర

తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నందు వ్యవసాయ అర్థాక విభాగం వారు నిర్వహిస్తున్న అగ్రికల్చర్ మార్కెట్ ఇంటిలిజెన్సు సెంటర్ వారు పొద్దుతిరుగుడు పంట సాగుచేసే రైతులకు సూచన. ఈ సంవత్సరం ఖరీఫ్ పంట కోత సమయంలో పొద్దుతిరుగుడు విత్తనాల ధరలు నిలకడగా ఉండవచ్చునని సెప్టెంబర్ మరియు అక్టోబర్ నెలలలో రూ. 2100 నుండి 2300 వరకు ఉండవచ్చునని కోప్రిన్సిపాల్ ఇన్వెష్టిగేటర్ ప్రొఫెసర్. పి. రఘురాం అంచనా వేసారు. రైతులు హైబ్రిడ్ విత్తనాన్ని ఎన్నుకొనేటప్పుడు 100 మీ. లీ. పరిమాణంగల విత్తనమును 40 గ్రాముల బరువు ఉండేలా చూసుకోవాలి. మొక్కకు మొక్కకు మధ్య 60 × 30 సెం. మీ. దూరంలో నాటవలెను. అలా ఎన్నుకొన్న హైబ్రిడ్ పొగాకు చారల వైరస్ తెగులును తట్టుకొనేలా వుండాలి.

## 2010-11 ఖరీఫ్ కోత సమయములోని అంచనా ధరలు

## 1. సోయా చిక్కుడు పంట అంచనా ధర

ఆచార్య. ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం, తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నందు వ్యవసాయ ఆర్థిక విభాగం వారు నిర్వహిస్తున్న అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటిలిజెన్సు సెంటర్ వారు సోయాచిక్కుడు సాగుచేసే రైతుల కొరకై సాగు విషయంలో సరైన నిర్ణయం తీసుకోవగానికి, నిజామాబాద్ మార్కెట్ నుండి గత ఎనెమిది సంనత్సరాల సోయాచిక్కుడు ధరలను తీసుకొని విశ్లేషించడం జరిగినది.

దాని ప్రకారం ధరలు క్వింటాలుకు

| **నెలలు** | **అంచనా ధరలు రూ./క్వింటాలు** |
|---|---|
| నవంబర్ 2010 | రూ. 1950 |
| డిసెంబర్ 2010 | రూ. 2183 |
| జనవరి 2011 | రూ. 2239 |
| ఫిబ్రవరి 2011 | రూ. 2256 గా |

ఉండవచ్చునని కో ప్రిన్సిపాల్ ఇన్వెష్టిగేటర్ ప్రొఫెసర్. పి. రఘురాం అంచనా వెసారు.

ఈ సంవత్సరం అంతర్జాతీయ మార్కెట్‌లో సోయాచిక్కుడుకు అధిక డిమాండ్ కారణంగా ధరలను ప్రభావితం చేమవచ్చును. పైన సూచించిన ధరల ఆధారంగా రైతులు నిల్వకయ్యే ఖర్చులను, నిల్వ నష్టాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకోవలసిందిగా సూచించడమైనది.

## 2. రైతులు వేరుశనగ కోత అయిన వెంటనే అమ్ముకోవలసినదిగా సలహా

ప్రస్తుత వ్యవసాయ సంవత్సరం (2010-11) ఖరీఫ్ సీజన్లో వేరుశనగ సాగు విస్తీర్ణం అనగా 13.46 లక్షల హెక్టార్లను మించి 13.50 లక్షల హెక్టార్లకు చేరుకుంది. 2009-10 ఖరీఫ్ సీజన్‌లో వెరుసెనగ సాగు విస్తీర్ణం 10.11 లక్షల హెక్టార్లుగా వుండినది. గత సీజన్లో వర్షాభావ పరిస్థుతుల వల్ల ఉత్పత్తి మరియు ఉత్పారకత గుర్తించబడిన స్థాయిలో తగ్గినది. ఈ పంట సాగు విస్తీర్ణం గుజరాత్, మహారాష్టలలో నిలకడగా ఉండగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మరియు తమిళనాడు రాష్టాలలో పెరిగింది. ప్రధానంగా రాయలసీమ ప్రాంతంలో వేరుశనగ సాగు చేయడం వలన మనరాష్టంలో విస్తీర్ణం బాగా పెరిగింది. వ్యాపాద వర్గాలు ఖరీఫ్ ఉత్పత్తి కోసం ఉత్కంటగా ఎదురుచూస్తున్నాయి. ఈ సీజన్లో వేరుశనగ సాగు విస్తీర్ణం పెరుగుదల, ఉత్పత్తి పెరుగుదలకు దోహదపడితే వంట నూనెల పరిస్థితి బాగు పడవచ్చును. కానీ పంట పెరుగుదల సమయంలో అధిక వర్షాల వలన ఉత్పత్తి తగ్గుదల గురించి ఆందోళన చెందుతున్నారు. అంతేకాంకుండా ఖరీఫ్ సీజన్లో ప్రొద్దుతిరుగుడు సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గినది. రైతులకు ఖరీఫ్ వేరుశనగ అమ్మక నిర్ణయాలలో సహాయపడులకు, వ్యవసాయ మార్కెట్ ఇంటలిజెన్స్ కేంద్రం, వ్యవసాయ కళాశాల, తిరుపతి వారు కర్నూలు మరియు ఎమ్మిగనూరు మార్కెట్లోని గత 12 సంనత్సరాల మార్కెట్ ధరల ఆధారంగా వశ్లేషణ చేసినారు. ఈ విశ్లేషణల ఫలితాల ప్రకారం, వ్యాపార వేత్తల మార్కెట్ ధరల అభిప్రాయ సేకరణ ప్రకారం మరియు నూనె దిగుబడులపై ప్రభుత్వ విధానాల ప్రకారం వేరుశనగ ధర అక్టోబర్ మరియు నవంబర్ నెలలలో క్వింటాలుకి రూ 2700 నుండి 2900 వరకు ఉండవచ్చునని సూచించారు. నిల్వ ఉంచుటవలన ధరలు పెరిగే అవకాశం లేనందు వలన రైతులు కోత అయిన వెంటనే వేరుశనగ అమ్ముకోవలనినదిగా సూచన.

## 3. మొక్క జొన్న అంచనా ధర

తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నందు వ్యవసాయ ఆర్థిక విభాగం వారు నిర్వహిస్తున్న వ్యవసాయ మార్కెట్ ఇంటలిజెన్స్ సెంటర్ వారు మొక్క జొన్న రైతులకు సూచన. వీరి విశ్లేషణల ఫలితాల ప్రకారం మోక్కజొన్న ధర అక్టోబర్ మాసంలో క్వింటాలు కు రూ. 900 నుంచి రూ. 950 వరకు ఉండవచ్చునని అంచనా వేశారు. తరువాత మాసంలలో మహారాష్ట్ర నుంచి

కూడా రాబడులు వస్తాయని మరియు ధర కూడా తగ్గే అవకాశం వుందని వ్యాపారవేత్తలు తెలిపారు. అందువల్ల సోదరులు మొక్కజొన్న పంటను నిల్వ ఉంచకుండా కోత అయిన వెంటనే అమ్ముకోవలసినదిగా సూచించడమైనది.

**4. ప్రొద్దుతిరుగుడు అంచనా ధర రూ. 2550 నుండి రూ. 2650**

ఆచార్య. ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, తిరుపతి శ్రీ వెంవటేశ్వర వ్యవసాయ కళాశాల నందు వ్యవసాయ ఆర్థిక విభాగం వారు నిర్వహిస్తున్న అగ్రికల్చర్ మార్కెట్ ఇంటిలిజెన్సు సెంటర్ వారు ప్రొద్దుతిరుగుడు పంట సాగుచేసే రైతులకు సూచన. ప్రొద్దుతిరుగుడు విస్తీర్ణం తగ్గినప్పటికీ, దీని ప్రభావం ధరలపై చాల తక్కువగా ఉన్నది. వచ్చే రెండు, మూడు నెలలో క్వింటాలుకు ప్రొద్దుతిరుగుడు ధర రూ. 2550 నుండి రూ. 2650 వరకు నాణ్యతను బట్టి ఉండవచ్చునని అంచనా వేశారు. ప్రొద్దుతిరుగుడు విత్తనాల ధర పెరిగే అవకాశం తక్కువగా ఉన్నందున రైతు సోదరులు కోత అయిన వెంటనే నిల్వ ఉంచకుండా అమ్ము కోవలసిందిగా సలహా ఇవ్వడమైనది.,

**2010-11 రబీ విత్తే ముందు అంచనా ధరలు**

**1. పంట కోత సమయములో ప్రొద్దుతిరుగుడు ధరలు స్థిరంగా ఉండవచ్చును**

ఆచార్య. ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నందు వ్యవసాయ ఆర్థిక విభాగం వారు నిర్వహిస్తున్న అగ్రికల్చర్ ఇంటిలిజెన్సు సెంటర్ వారు రబీ కోత సమయంలో ప్రొద్దుతిరుగుడు ధర ఎలా వుండవచ్చునో అంచనా వేయుటకు, కర్నూలు మరియు ఎమ్మిగనూరు మార్కెట్లనుండి గత 11 సంవత్సరముల మార్కెట్ ధరలు సేకరించి విశ్లేషణ చేసినారు.దీని ప్రకారం క్వింటాలుకు ప్రొద్దుతిరుగుడు ధర రూ. 2400 నుండి రూ. 2500 వరకు ఉండవచ్చునని అంచనా వేశారు. రైతులు ప్రొద్దుతిరుగుడు విత్తనాలను మాంకోజబ్ 3 గ్రాములు/కే.జి.కి మందు తో విత్తన శుద్ధి చేసుకుని 60 × 30 సెంటి మీటర్ల దూరంలో విత్తుకోవలనదిగా సలహా ఇవ్వడమైనది. ఒక కుదురుకి ఒకే ఒక్క మొక్కను ఉంచడం ద్వారా మరియు పూత సమయంలో పువ్వులను నున్నని గుడ్డతో ఉదయం 8-9 గంటల సమయంలో రోజు మార్చి రోజు రుద్దడం ద్వారా ఉత్పాదకతను మరియు నూనె ఉత్పత్తిని 10-15 శాతం వరకు పెంచవచ్చును.

## 2. వేరుశెనగ ధరలు స్థిరంగా ఉండవచ్చు

తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నందు వ్యవసాయ ఆర్థిక విభాగం వారు నిర్వహిస్తున్న అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటలిజెన్స్ సెంటర్ వారు వేరుశెనగ సాగు చేసే రైతుల కొరకై రబీ సాగు విషయంలో సరియైన నిర్ణయం తీసుకోవడానికి, రెండు ప్రధాన వేరుశెనగ మార్కెట్లైన కర్నూలు మరియు ఎమ్మిగనూరు మార్కెట్లలోని 12 సంవత్సరాల మార్కెట్ ధరల ఆధారంగా తీసుకొని విశ్లేషంచడం జరిగినది. (ఫిబ్రవరి మరియు మార్చి,2011) వేరుశెనగ ధర క్వింటాలుకు రూ. 2700 నుండి 2900 వరకు ఉండవచ్చునని అంచనా వేయడం జరిగింది. వేరుశెనగ విత్తే రైతులు మంచి ఉత్పాదకతకు పొందుటకు గాను ఒక చదరపు మీటరరుకు 44 మొక్కలు నాటు కోవలసినదిగా సలహా ఇవ్వడమైనది. ఊడలు వృద్ధి చెందే దశలో హెక్టారు కి 500 కి.గ్రాల జిప్సం వాడటం వలన ఉత్పాదకత మరియు 15-20 నూనె శాతం వృద్దిని పొందవచ్చును.

## 3. రబీ శనగ ధరలు ప్రభుత్వ మద్దతు ధరకు దగ్గరగా ఉండవచ్చును

వ్యవసాయ మార్కెట్ ఇంటెలిజెన్స్ కేంద్రం, శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల, తిరుపతి వారు కర్నూలు మార్కెట్ ధరలు ఆధారంగా మరియు వ్యాపార వేత్తల అభిప్రాయ సేకరణ ప్రకారం శనగ ధరలు కోత సమయంలో (జనవరి మరియు ఫిబ్రవరి, 2011) ప్రభుత్వ మద్దతు ధరకు దగ్గరగా క్వింటాలుయు రూ. 2100గా ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఉండవచ్చునని అంచనా వేశారు. రైతులు థైరామ్ లేదా కాప్టాన్ (3గ్రా/కే.జి) తో విత్తనశుద్ధి చేసుకోవలసనిదిగా సలహా ఇవ్వగమైనది. శనగ సాధారణంగా వర్షాధారిత పంట, కానీ నీటి సౌకర్యం వున్నప్పుడు విత్తన తర్వాత 35 రోజులు మరియు 55 రోజులలో పొలానికి నీరు ఇవ్వడం ద్వారా ఉత్పాదకతను పెంచుకోవచ్చు.